

హౌసింగ్ లేఅవుట్
అక్రమాలపై విచారణ
- ఎంఎల్‌సి రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదుకు స్పందన

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పులివెందుల హౌసింగ్ లేఅవుట్ అక్రమాలపై విచారణ రంగం సిద్ధమైంది. ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ లేఅవుట్‌లో అనర్హులకు ఇళ్ల కేటాయింపులు చేశారని ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా ఆదివారం హౌసింగ్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిది వేల ఇళ్లు కలిగిన హౌసింగ్ లేఅవుట్‌లో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ చేపట్టా లని ఆదేశాలు జారీ చేశారు.

కలిసికట్టుగా ముందుకెళ్దాం

మాజీ సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్దామని, కలిసి కట్టుగా ముందుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందామని మాజీ సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అందరిని పేరుపేరునా పలకరించి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రజలకు, నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలు విన్నవించుకున్నారు. కొందరు వినతి పత్రాలు సమర్పించారు. భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ముఖ్యంగా వైసిపి శ్రేణులు తమ సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడొద్దని పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కలిసి కట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరముందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో ప్రతి కార్యకర్తకు, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ చిరునవ్వుతో మంచి రోజులు వస్తాయి వేచి చూద్దామని చెప్పారు. టిడిపి నాయకులు చేస్తున్న దాడులపై న్యాయ పోరాటం చేద్దామని వైసిపి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండేందుకు కమిటీని రూపొందిస్తామని, ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉంటూ అండగా ఉంటా రని తెలిపారు. అనంతరం పులివెందులలో పాము కాటుకు గురై మరణించిన బాలిక కుటుం బాన్ని పరామర్శించారు. చిన్నారికి నివాళులర్పించి కుటుం బానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లింగాల మండలం పెద్దకూడాలలో మాజీ మండల అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి సతీమణి లక్ష్మీనరసమ్మ అనారోగ్యంతో మృతిచె ందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. ఆయన కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు వింటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పేరుకే ప్రజా దర్బార్ .. సిఫారసులు ఉంటేనే జగన్ దర్శనం

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు భారీగా తరలివచ్చారు. కానీ జగన్ దరిదాపుల్లోకి పోవడానికి పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి పహారా ఏర్పాటు చేశారు. సిఫార్సు ఉన్న నాయ కులను మాత్రమే జగన్ దర్శనం కలిగింది. నాయ కుల కోసమే ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారా లేక ప్రజల కోసమా అంటూ బహిరంగ విమర్శలు ఉన్నాయి. సామాన్య కార్యకర్తలు జగన్ కలిసే ందుకు గంటల తరబడి భారీ గేట్ల వద్ద పడిగాపులు కాసి వెను తిరిగారు. అధికారం కోల్పోయినా తీరు మార్చుకోలేదని వైసిపి శ్రేణులే విమర్శించడం తీరు మారకపోతే పార్టీకి మరింత నష్టం జరుగుతుందని, నమ్ముకున్న కార్యకర్తలు దూరం అవుతారని పార్టీ శ్రేణులు చర్చించుకోవడం గమనార్హం.

'తవ్వా'ను అభినందించిన జగన్

ప్రజాశక్తి- కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితంపై రచించిన 'ఓ ధీరుడి పయనం' సమరం నుంచి సంక్షేమం వైపు అనే పుస్తకాన్ని పులివెందులలోని జగన్మోహన్ రెడ్డి స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంకటయ్య చేసిన కృషిని అభినందించారు. కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగంలో అంచలంచలుగా ఎదిగిన వైనాన్ని చాటి చెప్పిన వెంకటయ్యను ప్రశంస ించారు. ఎపిఎస్ఆర్‌టిసి జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టిన వెంకటయ్య తెలుగులో డాక్టరేట్ పూర్తి చేసి సాహిత్యకారులకు, పరిశోధ కులకు, విమర్శకులకు, కథా రచయితలకు గర్వకా రణంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వెంకటయ్య రాయల సీమ కథా సాహిత్యం పై పరిశోధన చేసి అనేక నూతన అంశాలను వెలుగులోకి తెచ్చి రాయలసీమ కథా సాహిత్య చరిత్రను తిరగరాసారన్నారు. కార్యక్రమంలో కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రెడ్యం చంద్రశేఖరరెడ్డి, శివరాం యాదవ్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత ఇసుక

11 స్టాక్‌పాయింట్ల నుంచి పంపిణీ

నిర్వహణ, సీనరేజీ ఖర్చుల వసూలు

డిఎల్ఎస్ కమిటీకి పర్యవేక్షణ బాధ్యతలు

నేటి నుంచి ఉచిత ఇసుక విధానం అందుబాటులోకి రానుంది. ఈమేరకు రాష్ట్రప్రభుత్వం ఉచితంగా ఇసుకను పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ నుంచి మండల స్థాయి కమిటీలతో పర్యవేక్షణ ఏర్పాట్లు చేశారు. ఈమేరకు జిల్లాలోని 11 స్టాక్ పాయింట్ల నుంచి ఉచితంగా ఇసుకను పంపిణీ చేయనున్నారు. ఉచిత ఇసుక విధానం నిర్వహణకు సంబంధించి సీనరేజీ, నిర్వహణ ఖర్చుల చెల్లింపులకు పరిమితం చేసింది. ఇసుక లబ్ధిదారుల ఆధార్ కార్డుల ఆధారంగా ఉచితంగా ఇసుకను పంపిణీ చేయనున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్ లోతేటి



సమావేశానికి హాజరైన అన్ని శాఖల అధికారులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ఉచిత ఇసుక పంపిణీకి రంగం సిద్ధమైంది. ఈమేరకు కలెక్టర్ లోతేటి శివశంకర్ ఉచిత ఇసుక పాలసీకి అవసరమైన చర్య లు తీసుకున్నారు. స్టాక్‌పాయింట్ల నిర్వహణ, సీనరేజీ ఖర్చుల నిమి త్తం ఆయా స్టాక్‌పాయింట్లలో రూ.340 నుంచి రూ.587 వసూలు చేయ నున్నారు. ఇందులోభాగంగా కొండాపురం మండలం కె.వెంక టాపురం,పి.అనంతపురం స్టాక్ పాయింట్లనుంచి టన్నుకు రూ. 340, పి. అనంతపురం నుంచి రూ.340, కమలాపురం నుంచి రూ. 341, జ్యోతి నుంచి రూ.340, బద్వేల్ నుంచి రూ.468, పోరు మా మిళ్ల నుంచి రూ.587, పడగాలపల్లి, కొత్తూరు నుంచి రూ.340, విఎన్ పల్లి మండలం ఎర్రబల్లి నుంచి రూ.340, మైదు కూరు నుంచి రూ. 400, పులివెందుల నుంచి రూ.468 చొప్పున వసూలు చేయను న్నారు. నిర్వహణా ఖర్చులను కలెక్టర్, గనులశాఖ అధికారి సంయు క్త ఖాతాలో జమ చేయనున్నారు. ప్రతి స్టాక్ పాయింట్‌కు రెవెన్యూ, పోలీస్, భూగర్భగనులశాఖ అధికారులు ఇన్‌ఛార్జులుగా వ్యవహరించ నున్నారు. ప్రతి స్టాక్ పాయింట్‌కు 24 గంటల పాటు పోలీస్ సెక్యూ రిటీ ఏర్పాటు చేశారు. వీరితోపాటు సిసి కెమెరాలతో పర్యవేక్షణ చేయనున్నారు. ప్రతి స్టాక్ పాయింట్‌కు కలెక్టర్, ఆర్డీఓలు, తహశీ ల్దార్లు, ఎంపిడిఓలు రవాణా ఖర్చుల ధరల పట్టిక ఏర్పాటు, ఇసుక పొందే విధానం వివరాలను నమోదు చేయనున్నారు. ఇసుక లోడింగ్ సమాచారాన్ని డిఆర్‌డిఎ ఆధ్వర్యంలోని మండల సమా ఖ్యలకు ఇవ్వాల్సి ఉంది. అనంతరం ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఇందులోభాగంగా ఎక్కడ పొరపాట్లు దొర్లినా వెంటనే ఫిర్యా దు చేయడానికి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు.

ఇసుక నూతన విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- కలెక్టర్ శివశంకర్ లోతేటి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి పిలు పునిచ్చారు. ఆదివారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్లో జేసీ గణేష్ కుమార్‌తో కలసి తన అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిల్వ కేంద్రాల్లో ఉన్న స్టాక్ యార్డ్ నుంచి ఇసుకను అందచేయాల్సి ఉంటు ందన్నారు. ఎటువంటి ఆదాయం తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలు చేసి వినియోగదారులకు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. నూతన ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిఎల్ఎస్‌సి)ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో చైర్మన్‌గా కలెక్టర్, ఎస్‌పి, జెసి, ఆర్‌డిఒలు, జిల్లా ఎన్‌ఫో ర్స్‌మెంట్ అధికారి, డిపిఒ, డిటిసి, తదితరులు సభ్యులుగా ఉంటారని, జిల్లా గనులు, భూగర్భ, వనరుల శాఖ డిడి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 11 స్టాక్ పాయింట్‌లు సిద్ధంగా ఉన్న ఇసుకను అందజే యాలన్నారు. రుసుంను కలెక్టర్, గనులశాఖ అధికారి పేరిట సంయుక్తంగా తెరిచిన బ్యాంకు ఖాతా నంబర్ ఎస్‌బిఐ 4313104219, ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐ ఎన్ 0011122 (కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్) కు చెల్లించాలన్నారు. ఇసుక కావాల్సిన ప్రతి ఒక్కరూ తమ ఆధార్ నంబరు తో బుక్ చేసుకోవాలన్నారు. ప్రతి స్టాక్ పాయింట్‌కు రెవెన్యూ, పోలీస్, భూగర్భ గనుల శాఖ అధికారులు ఇన్‌ఛార్జులుగా వ్యవహ రించాలన్నారు. వీరి ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీలు పనిచేయాలన్నారు. ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు మండల స్థాయిలో కమిటీలను కలెక్టర్ నియమించారు. ఇందులో తహశీల్దార్, ఎంపిడిఒ, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ ఎఇ, గ్రామీణ నీటిపారుదల శాఖ ఎఇలను నియ మించామని చెప్పారు. వీరి ఆధ్వ ర్యంలో రోజుకు 8 గంటల షిఫ్ట్ విధానంలో 24 గంటలు సూపర్ వైజర్లు స్టాక్ పాయింట్ల వద్ద విధులను నిర్వహిం చాలన్నారు. . కార్యక్రమంలో డిఎఫ్ఒ సందీప్ రెడ్డి, అదనపు ఎస్‌పి సుధాకర్, ఎఎస్‌పి వెంకట రమణ, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, గనులు భూగర్భ శాఖ ఇన్‌ఛార్జి డిడి రవి ప్రసాద్, డిటిసి మీరా ప్రసాద్, హౌసింగ్ పీడీ కృష్ణయ్య, జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలు జగన్‌కే తెలుసు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

హత్యా రాజకీయాలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తెలుసునని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1978 నుంచి రాజకీయ పద్ధతులను హత్యకు గురిచేసి, కేసులు పెట్టిన చరిత్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. 2005 సంవత్సరంలో జంట హత్య కేసులో అక్రమంగా తమపై కేసులు పెట్టింది మీరు కాదా అన్నారు. న్యాయమూర్తితో తప్పుడు వాంగ్మూలాన్ని చేయించి న్యాయమూర్తి ఉద్యోగం పోవడానికి కారణం మీరు కాదా అని ప్రశ్నించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందుల, లింగాల పోలింగ్ బూతుల టిడిపి నాయకులపై వైసిపి గుండాలు దాడి చేయలేదా అన్నారు. వైసిపి పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేయడం జరిగిందని, ఒక్కరోజు కూడా ట్రిపుల్‌ఐటిని పరిశీలించిన పాపాన పోలేదన్నారు. రైతులకు వారి పాలనలో డ్రిప్ పరికరాలను అందించలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో మంజూరైన గృహాలకు బిల్లులను, అలాగే కాంట్రాక్టర్ల బిల్లులను ఆపి కక్ష సాధించారన్నారు. బెదిరింపులకు బెదిరిపోయే ప్రసక్తే లేదని, పులివెందుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణారెడ్డి, మైసూరా రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు

జగన్ నీతులు మాట్లాడడం విడ్డూరం : బిటెక్‌రవి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : హత్య రాజకీయాలతో పునాదులు వేసుకొని స్థాపించిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీ అధ్యక్షుడు నీతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్సీచ పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఒక ఘర్షణకు సంబంధించి శుక్రవారం జగన్మోహన్ రెడ్డి నీతులు వర్ణిస్తూ మాట్లాడడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. హత్య రాజకీయాలు, దౌర్జన్యాలు ఈ ప్రాంతంలో ప్రేరేపించింది వైఎస్ కుటుంబమని అలాంటిది, జగన్ శ్రీరంగనీతులు మాట్లాడడం ఏమిటి అని సూటిగా ప్రశ్నించారు. వేంపల్లి జరిగిన సంఘటనలో కేవలం 10 గంటల్లోనే పోలీసులు సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకున్నారని చెప్పారు. పులివెందుల పట్టణంలో 18 సంవత్సరాలు దాటని యువకులను అతి దారుణంగా హత్య చేసి వారి తల మొండెం వేరు చేసిన సంఘటన తెలియదా అంటూ జగన్ సూటిగా ప్రశ్నించారు. ఆ సంఘటన జరిగేటప్పుడు జగన్మోహన్ రెడ్డి పులివెందులలోనే ఉన్నాడని, ఆ విషయం బయటకు రాగానే ఆగ మేఘాల మీద బెంగళూరుకు వెళ్లిన మాట నిజం కాదాని పేర్కొన్నారు. అప్పుడు ఆ పిల్లలను అంత కిరాతకంగా హత్య చేసినప్పుడు రాని మానవత్వం ఇప్పుడు మీ రాజకీయ స్వలాభం కోసం చిన్నపిల్లల పైన దాడి చేశారంటూ నీతి వాక్యాలు వర్ణించడం సమంజసం కాదని హితవు పలికారు. దౌర్జన్యాలు చేసేది మీరు.. నిందలు వేసేది తెలుగుదేశం పార్టీ పైన అని తెలిపారు. పులివెందుల ప్రాంతాన్ని పాడా నిధులను కాజేసి సర్వ నాశనం చేశారని, అభివృద్ధి పనులు ఏమిటో తాము చేసి చూపిస్తామని తెలిపారు. ఇప్పటికైనా జగన్ తన పార్టీని ఎలా కాపాడుకోవాలో చూసుకోవాలి తప్ప తమకు సూచనలు, మీద నిందలు వేయాల్సిన అవసరం లేదన్నారు.

కూటమి విజయంలో బిసిల పాత్ర కీలకం

ప్రజాశక్తి- కడప సిటీ

ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి బిసిలు ప్రముఖ పాత్ర పోషించారని బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు పేర్కొన్నారు. ఆదివారం తాడేపల్లిలోని రాష్ట్ర బిసి కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. 26 జిల్లాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మహా కూటమికి సంపూర్ణ మద్దతు ఇవ్వడం వల్ల ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. అందువల్ల బిసిలకు నామినేటెడ్, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా చర్యలు చెప్పాట్టాలని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో బిసి భవన నిర్మాణాలకవు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న కేశన శంకర్రావు జన్మదిన పురస్కరించుకొని అన్ని జిల్లాలలో సేవా కార్యక్రమాలు చేయాలని కార్యవర్గం తీర్మానించారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, సలహాదారులు బ్రహ్మానందచారి కడప జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రేవల్ల మునిరత్నం గౌడ్, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ, వాయిద్య కళాకారుల జిల్లా అధ్యక్షులు ఎగువ గడ్డ రంగయ్య, కమిటీ ఉపాధ్యక్షులు సుంకర శివ కుమార్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న లయన్ కె. చిన్నపరెడ్డి

విద్యార్థులకు వారసత్వ స్పృహ కల్పించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

హైస్కూలు విద్యార్థులకు వారసత్వ స్పృహను కల్పించాలని ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి విద్యాశాఖ ప్రతినిధులను కోరారు. ఆదివారం కడప నగరంలోని ఐఎంఎ సమావేశ మందిరంలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు జవ్వాజి రమాదేవి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందన్నారు. బాల్యం నుంచే పిల్లలకు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపద గురించి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో హెరిటేజ్ క్లబ్బులు ఏర్పాటు చేయడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. త్వరలో తమ సంస్థ కేంద్ర కార్యాలయం సూచన మేరకు 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జాతీయ, రాష్ట్ర, జిల్లా , నగర పరిధిలో వారసత్వం గురించి క్విజ్ పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల విద్యా శాఖ అధికారులు వెంకట్రామిరెడ్డి, రమాదేవి, వైవీయూ పాలకమండలి సభ్యుడు మూల మల్లికార్జున రెడ్డి, ఎల్లేశ్వర రావు, ఉపాధ్యాయులు, ఇంటాక్ సభ్యులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే జగన్మోహన్‌రెడ్డి ప్రజాదర్బార్

ప్రజాశక్తి- కడప అర్బన్

ఐదేళ్ల అధికారంలో ఉన్న జగన్ ఒక్కసారి కూడా ప్రజా దర్బార్ నిర్వహించలేదని, కేవలం ఉనికి కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి జిల్లా ప్రజల సమస్యలు గానీ, సమగ్ర అభివృద్ధి గాని పట్టించుకోలేదన్నారు. అడపా దడపా జరిపే పర్యటనలో కూడా ప్రజలను ఎవరిని దగ్గరికి రానీయకుండా పరదాల చాటున పర్యటనలు ముగించుకునేవారన్నారు. పైపెచ్చు జిల్లా పర్యటన చేసిన ప్రతిసారి ప్రతిపక్ష నాయకులను, పార్టీ, ప్రజా సంఘాల నేతలను ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించే వారన్నారు. ఐదు సంవత్సరాల అధికారంలో తన ఆదాయం, అవినీతి, ఆక్రమణలు, దౌర్జన్యాలు, దాడులు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పైన లేనందున ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని గుర్తు చేశారు. అప్పుల ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలిపారు. సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు ఏటూరి లోకేష్, విశ్వనాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- గోపవరం : ఎంఆర్‌పిఎస్ 30ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ గారి 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బద్వేల్ పట్టణంలోఎమ్మార్పిఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరు రోడ్డు ఆవరణంలో దండోరా జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎంఇఎఫ్ నాయకులు ఒసూరి విజయభాస్కర్, దళిత నాయకులు బి రంగనాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ ఎంఈఎఫ్ జిల్లా నాయకులు హోసూరి విజయ భాస్కర్, ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు జి. నరసింహులు, గొడవనూరు ప్రతాప్, కొట్లూరు శీను , నాగిపోగు ప్రసాద్, మలకా గురయ్య, దేవానంద్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు

కలెక్టర్‌ను కలిసిన విఆర్ఎ జెఎసి నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప జిల్లా నూతన కలెక్టర్ శివ శంకర్‌ను ఎపి జెఎసి విఆర్ఎల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం కలెక్టర్ ఛాంబర్‌లో మొక్కను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ఎం.కిరణ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి

గ్రామాభివృద్ధికి కృషి : 'పుత్తా'

ప్రజాశక్తి-చెన్నూరు

కొండపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొండపేట గ్రామాన్ని సందర్శించారు. వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి. జింక సుబ్బరాయుడు(జెడ్ఎస్ఆర్) సునీల్ (ఆర్ఎస్ఆర్) మాజీ సర్పంచ్ మన్యం మోహన్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, బాషా, సాధక్, పాల కృష్ణారెడ్డి పలువురు బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీకి పనిచేసిన వారందరినీ, నాయకులను, కార్యకర్తలను కలుసుకొని పేరుపేరునా పలకరించారు. కొండపేటలో ఎం.చంద్ర ఓబుల్ రెడ్డి వికలాంగుడు ఇంటిని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సందర్శించి పరామర్శించారు. వారి వెంట గ్రంథాలయ మాజీ చైర్మన్ గాజులపల్లి రామకోటి రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పెడబల్లె ప్రతాప్ రెడ్డి. చెన్నూరు మండలం పార్టీ సీనియర్ నాయకుడు పొట్టి పాటి రాణా ప్రతాప్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, చెన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి ఉన్నారు.

నాయకత్వ లోపం వల్లే ఓటమి

ప్రజాశక్తి - ఒంటిమిట్ట : సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఓటమికి నాయకత్వ లోపమే కారణమని, కార్యకర్తలు కారని టిడిపి సీనియర్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యులు ఓబినేని సుబ్బమ్మ, వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక హరిత హోటల్‌లో నియోజకవర్గ, మండల పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి విజయం సాధించిన తంబళపల్లి, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటమి చెందామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ నాయకత్వ లోపాన్ని గుర్తించి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించి కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా మంచి నాయకత్వాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోమ శ్రీనివాసులు సీనియర్ న్యాయవాది, రామదాసు, ఆదినారాయణ, బాలరాజు శివరాజు, మోదుగుల నర్సింహులు, యువ నాయకులు రఘునాథరెడ్డి పామూరు సుబ్రమణ్యం, చింత గింజల సుబ్రమణ్యం, మామిళ్ళ ఈశ్వరయ్య బొడిచెర్ల శ్రీనుమామిడి శ్రీనివాసులు, శ్రీహరి పాల్గొన్నారు


ఇడుపులపాయలో షర్మిల, విజయమ్మ బస

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి పిసిసి చీఫ్ షర్మిల, వైఎస్ఆర్ సతీమణి, మాజీ ఎమ్మెల్యే వై.ఎస్ విజయమ్మ చేరుకున్నారు. కీ.శే. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌కు నివాళులర్పించేందుకు ఆదివారం సాయంత్రం వైఎస్ఆర్ కుమార్తె, పిసిసి చీఫ్ షర్మిల తన తల్లి విజయమ్మతో కలిసి ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి విచ్చేశారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం 7.15 నిమిషాలకు ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకుని వైఎస్ఆర్‌కు నివాళులర్పినున్నారు. వైఎస్ఆర్ తనయుడైన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా ఇడుపులపాయలో నిర్వహించే వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నేందుకు రెండు రోజుల కిందట పులివెందులకు వచ్చారు. షర్మిల నివాళులర్పించన తరువాత జగన్ పులివెందుల నుంచి ఇడుపులపాయకు వచ్చి నివాళులర్పినున్నట్లు సమాచారం. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, షర్మిల ఇడుపులపాయలో, జగన్ పులివెందులలో బస చేశారు. . వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఇడుపులపాయ రోడ్డు దారి పొడవున వైఎస్ఆర్ కు చెందిన కటౌట్లును ఏర్పాటు చేశారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్ ను కూడ పూలతో సుందరంగా తీర్చి దిద్దుతున్నారు.

వాటాలు అడగడం సిగ్గుచేటు

ప్రజాశక్తి - కడప అర్బన్



ఆమూరి బాలదాసు

దేశంలోనే ధనిక నగరమైన హైదరాబాద్ తెలంగాణలో ఉంటూ, విభజనలో తీవ్రంగా నష్టపోయిన ఎపిలో వాటాలు అడగడం సిగ్గుచేటు అని టిడిపి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. ఆదివారం నగరంలోని ఆయన కార్యాలయంలో మీడి యాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులు రేవంత రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు విభజన అంశంపై చర్చ జరపడం హర్షణీయమని పేర్కొన్నారు. తెలంగాణ పాలకులు గమనించాల్సిన విషయం ఏమిటంటే హైదరాబాద్ నగరం దేశంలో అత్యంత ఆదాయనగరంగ అభివృద్ధి చెందింది అంటే ఆంధ్ర పాలకులు, ఆంధ్ర ప్రజలని తెలిపారు. ఉమ్మడి ఆస్తులు రావాల్సిన బకాయిలపై చర్చించాల్సింది పోయి విభజన అంశల్లో లేని తిరుమల తిరుపతి దేవస్థనం ఏడుకొండల్లో వాటకావాలని, హైదారాబాద్‌లోని ఆంధ్రాకు భవనాలు అప్పగించం, పోర్టుల్లో, శ్రీశైలం జలాశయం నుంచి 511 టిఎంసి నీటివాట కావాలని, పోలవరం ప్రాజెక్టు కింద వున్న ఏడు మండలాలు ఇవ్వాలనికోరడం మంచిది కాదని పేర్కొన్నారు. ఇలాగైతే హైదారాబాద్ నగర నుంచి వచ్చే ఆదాయంలో వాట, తెలంగాణ పరిశ్రమల్లో వాట ఆంధ్ర ప్రదేశ్ కు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఆంధ్రరాష్ట్రం విడిపోయి రూ. 1,600 వేలకోట్ల తెలంగాణ నుండి ఆదాయం కోల్పోయిందని తెలిపారు. రాజధాని లేని రాష్ట్రంగా రాష్ట్ర ప్రజలు భరించారని పేర్కొన్నారు.

కలెక్టర్‌కు ఎమ్మెల్యే చైతన్యరెడ్డి సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లోతేటి శివశంకర్‌ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి సన్మానించారు. ఆదివారం కలెక్టర్ ఛాంబర్ లో శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నేతలు

ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎంఆర్‌పిఎస్ 30ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎస్‌సి కాలనీలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఆవరణలో దండోరా జెండాను ఎగరవేశారు. కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సమతా దళిత్ యునైటెడ్ కమిటీ అధ్యక్షుడు జి.జె.సైమన్ దండోరా జండా ఎగరవేయగా, దళిత నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లాడుతూ.. దండోరా ఉద్యమం సమాజంలోని అన్ని వర్గాల శ్రేయస్సు కోసం, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా ఉంటూ వృద్ధులు, వితంతువులు, విభిన్నప్రతిభావంతుల పింఛన్ల పెంపు, కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించడం మందకృష్ణ పోరాట ఫలితమేనని వివరించారు. ఎంఆర్‌పిఎస్ వల్ల మిగిలిన అనేక కుల సంఘాలు స్ఫూర్తిని పొందాయన్నారు. అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవం, చైతన్యాన్ని నింపింది ముమ్మాటికి దండోరా ఉద్యమమే అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, రాజశేఖర్, పాపోడు, గడ్డం రాముడు, చంద్ర, వై.చంద్రకుమార్, రామకృష్ణ, మల్లయ్య, పుల్లయ్య, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పుట్టా రవి, ఆర్.శ్రీనివాసులు, డి.దస్తగిరి, రాజేంద్ర, మల్లాంజనేయులు, ఎంఇఎఫ్ నాయకులు కె.కొండయ్య, కె.బాల ఓబయ్య, పుట్టా శీను, బిజెపి నాయకులు మేకల ఆంజనేయులు, సిపిఐ నాయకులు ప్రసాద్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఉద్యమ ఆవిర్భావానికి 30 ఏళ్లు

పెద్దముడియం : ఎంఆర్‌పిఎస్ ఉద్యమ ఆవిర్భావానికి 30 ఏళ్లు పూర్తయిందని నాయకులు తెలిపారు. మండల పరిధిలోని పెద్దపసుపుల, ఇతర గ్రామాల్లో దళిత వర్గాలు ఎంఆర్‌పిఎస్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు మందా క్రిష్ణమాదిగ 59వ జన్మదినాన్ని జరుపుకున్నారు. జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చిన్నయ్య, శంకర్, మారెన్న, సుబ్బరాముడు, దర్గన్న, చంద్ర, మల్లయ్య, నడిపి మల్లన్న, ఆంజనేయులు, చంద్ర, రామయ్య, దాసయ్య, దళిత నాయకులు పాల్గొన్నారు.



కేక్ తినిపించుకుంటున్న నాయకులు

10న సింహాద్రిపురం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఈనెల 10న సింహాద్రిపురం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సల్మాన్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాన్ని ఎంపిడిఒ కార్యాలయంలోని సభ భవనంలో ఎంపీపీ అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. అధికారులు సమావేశానికి తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఎంపిడిఒ సూచించారు.

ఆకట్టుకున్న మ్యాజిక్ షో

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నంది అవార్డు, జాదు కళా రత్న, ఇంద్రజాల తేజం అవార్డు గ్రహీత రాయలసీమ ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు హరేరామ్ జాదుగర్ ఇంద్రజాల ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. పాపురాలు తీయడం, కోడిగుడ్లు నోటిలో వేసుకొని చేతుల్లో నుంచి తీయడం, ప్లెయిన్ పేపర్‌ని డబ్బులుగా మార్చడం వంటి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



మ్యాజిక్ షో ప్రదర్శిస్తున్న హరేరామ్

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటయిన ఎన్‌డిఎ ప్రభుత్వం ఎన్నికల ముందు వివిధ సందర్భాలలో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ చట్టాన్ని అమలు చేసే దిశగా బోర్డును పునరుద్ధరించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం పూర్వపు అధ్యక్షులు ఎస్.మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 వేలకుపైగా ఉన్న కార్మికుల క్లైములకు ఆర్థిక సాయాన్ని అందించాలని అన్నారు. ఆదివారం ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘమైన శ్రీషిరిడి సాయి పెయింటర్స్ యూనియన్ బి.కొత్తకోట ఏరియా సమితి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు కే.రమేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్.మనోహర్ రెడ్డి, సీనియర్ కార్మిక నాయకులు ఏస్.బషీర్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు. గతంలో సంక్షేమ బోర్డు నుంచి అందుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, ఆడపిల్లల వివాహ కానుక, ఆడపిల్లల కాన్పులు కానుక, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్, చిన్నచిన్న వ్యాధులకు నష్టపరిహారం, కార్మికులకు శిక్షణ,ఉచితంగా పనిముట్లు పంపిణీ తదితర సదుపాయాలను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్.షమీవుల్లా, పెయింటింగ్ కార్మికులు పాల్గొన్నారు.

కల్వర్టు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెదురూరు ఎస్సీ కాలనీ వద్ద కేసీ కెనాల్ కాలువపై కల్వర్టు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు అధికారులను కోరుతున్నారు. ఎస్సీ కాలనీ నుండి రోడ్డుపైకి వచ్చేందుకు కేసీ కెనాల్ అడ్డుగా ఉంది. కాలువలో నీరు ప్రవహించే సమయంలో రాతిదూలం ఏర్పాటు చేసుకుని కాలువ దాటుకుంటున్నారు. వర్షాకాలంలో నీరు అధికంగా వస్తుండడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. కల్వర్టు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని వేడుకుంటున్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, వర్షపు నీరు ప్రవహించే ఏర్పాట్లు లేకపోవడంతో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీపై ప్రత్యేక శ్రద్ధ చూ పాలని కోరు తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు అది. కారులకు, నాయకులకు సమస్యను విన్నవించినా ఏమాత్రం ఫలితం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అవుతుండడంతో ఇబ్బందులు ఉంటాయని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



కల్వర్టు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశం

పాఠశాల భవనాలు ప్రారంభమెన్నడో?

రూ.2 కోట్లకుపైగా ఖర్చు.. విద్యార్థులకు అందుబాటులో లేని ఆటస్థలం



ప్రారంభానికి నోచకోని నూతన భవనాలు

ప్రజాశక్తి - చాపాడు

గత ప్రభుత్వ హయాం మొదట్లో ప్రారంభించిన పాఠశాల నూతన భవనాలు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. రూ.2కోట్లపైగా వెచ్చించి నిర్మించిన భవనాలు వృథాగా ఉన్నాయి. అరకొరగా పూర్తయిన పాఠశాల భవనాల్లో అల్లరి మూకలు, మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రస్తుతం ఉన్న పాఠశాల ఆవరణలో ఆట స్థలం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు వ్యాయామ తరగతులకు దూరంగా ఉన్నారు. నూతన ప్రభుత్వమైనా విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా నూతన పాఠశాల భవనాలను పూర్తిస్థాయిలో నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2019లో నక్కలదిన్నె రోడ్డులో జిఎఎస్ హైస్కూల్‌కు సంబంధించిన 68/2ఏ/3ఎల్ సర్వే నెంబర్‌లోని 3.46 ఎకరాల భూమిలో నూతన పాఠశాల భవనాల నిర్మాణానికి ఆర్ఎంఎస్ఎ నిధుల ద్వారా రూ.54.8 లక్షలు, నాబార్డు నిధుల కింద రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో 13 గదులు నిర్మాణాన్ని చేపట్టారు. వీటిలో 8 గదులు పూర్తి కాగా, మిగిలిన 5 గదుల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. పాఠశాలకు ప్రహరీ నిర్మించారు. మళ్లీ నాడు-నేడు నిధుల ద్వారా 5 తరగతి గదుల మంజూరు కాగా, మూడు గదులను నిర్మించారు. దాదాపుగా రూ.2.30 కోట్లను వీటి కోసం వెచ్చించారు. చాపాడు హైస్కూల్‌ను జూనియర్ కళాశాలగా గతేడాది అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం పాత భవనాల్లోనే ఇంటర్మీడియట్‌ను కూడా కొనసాగిస్తున్నారు. పూర్తిస్థాయిలో నిర్మించిన ఎనిమిది గదుల్లో ప్రస్తుతం కరెంటు బోర్డులను మందుబాబులు పగలగొడుతున్నారు. పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆడదాం.. ఆంధ్ర కార్యక్రమం కోసం ఆట స్థలాన్ని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వర్షాలకు పిచ్చి మొక్కలు మొలిచి అధ్వానంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనాల నిర్మాణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని కోరుతున్నారు.



అల్లరి మూకలు పగలగొట్టిన కరెంటు బోర్డులు

ఇళ్ల స్థలాల వద్ద కనీస వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అమృత్‌నగర్‌లో పేదలకు కేటాయించిన ఇళ్లస్థలాల వద్ద కనీస వసతులు కల్పించి, వారు జీవనం సాగించేందుకు అనువుగా చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2008, 2018 సంవత్సరాల్లో అమృత్‌నగర్‌లో దాదాపు 2,500 మంది పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ రోడ్లు, కరెంటు, మంచినీరు వంటి కనీస వసతులు కల్పించలేదన్నారు. ఆ వసతుల కల్పనకు గత నెల 26న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని లబ్ధిదారులు కలిశారన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ డిఇకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. అమృత్‌నగర్ స్థలాలను పరిశీలించి సమస్య పరిష్కరించాలని సంబంధిత ఎఇని ఆదేశించారన్నారు. కొంత మంది తమ సొంత డబ్బులు ఖర్చుచేసి బేస్‌మట్టాల వరకు, మరికొంత మంది స్లాబ్ వరకు ఇంటి నిర్మాణాలు చేపట్టారన్నారు. దాదాపు ఒకటిన్నర దశాబ్ద కాలంగా పేరుకుపోయిన సమస్యలను అధికారులు పరిష్కరించాలని సత్యనారాయణ కోరారు.

అంతర్జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్‌కు సన్మానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఈ నెల 5న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 200 మీటర్ల పరుగు పందెంలో మేడా రామకృష్ణ బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు. అయోధ్యలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియంలో ఆరు దేశాల నుండి 18 మంది క్రీడాకారులు పోటీ పడిన ఈ విభాగంలో విజయవాడ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మేడా రామకృష్ణ బంగారు పతకం సాధించడం గర్వకారణమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అన్నారు. ప్రముఖ వైద్యులు వరుణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆదివారం క్రీడాకారుడ్ని సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్‌బాబు, డాక్టర్ కూరపాటి శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు విజయ మోహన్‌రెడ్డి, పద్మావీరన్న, సురేష్, జయరాం, శేఖర్, ఖైరోజీ పాల్గొన్నారు.



మేడా రామకృష్ణను సన్మానిస్తున్న అభిమానులు

సమాజసేవ కోసం ఐక్యం కావాలి

ప్రజాశక్తి - వేంపల్లె

సమాజంలో ఆసరాలేని వారికి ఆశ్రయం కల్పించే విధంగా సేవ చేసేందుకు మానవతా సభ్యులు ఐక్యంగా నడుం బిగించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో మానవత మండల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నూతన కమిటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవత సేవా సంస్థ ద్వారా ఎంతో మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పించామన్నారు. కుల, మతాలకు అతీతంగా మానవత సంస్థ సేవ చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ సమాజ నిర్మాణం కోసం సహయ సహకారాలు అందించాలన్నారు. వైవియూ రిటైర్డ్ ప్రిన్సిపల్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం సమాజ శ్రేయస్సు కోసం, సమాజంలోని నిస్సహాయులకు అండగా నిలుస్తున్న మానవత సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సంస్థ మండల శాఖ అధ్యక్షుడుగా ఎన్నికైనా పోతిరెడ్డి శ్రావణ్‌కుమార్‌ను సభ్యులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి, మాజీ అధ్యక్షులు కావలి కృష్ణతేజా, చల్లా బాలాజీ, కేంద్ర డైరెక్టర్ రాటాల గోపి, సభ్యులు పాల్గొన్నారు.



శ్రావణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మానవత సభ్యులు

కడప ఉక్కు పరిశ్రమను వెంటనే నిర్మించాలి



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకుడు డేవిడ్‌రాజ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాయలసీమ ప్రాంత నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, వలసల నివారణకు జిల్లాలో కడప ఉక్కు పరిశ్రమను వెంటనే నిర్మించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్‌రాజ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కడప జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అన్నారు. గతంలో కడప ఉక్కు, రాయలసీమ హక్కు అనే నినాదంతో ప్రజలు, యువత, నిరుద్యోగులు అనేక పోరాటాలు చేశారన్నారు. ఫలితంగా పాలకవర్గాలు శంకుస్థాపన చేశాయన్నారు. 2007లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆ తర్వాత 2018లో సీఎం చంద్రబాబు, 2019 మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు దఫాలుగా శంఖుస్థాపనలకు మాత్రమే ఉక్కు పరిశ్రమను పరిమితం చేశారన్నారు. జిల్లా వాసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే కచ్చితంగా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని నమ్మారన్నారు. ఆ నమ్మకాన్ని జగన్ నీరుగార్చారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు 2018లో ఎన్నికల ముందు ఉక్కు పరిశ్రమ శంకుస్థాపనకే పరిమితం చేశారన్నారు. ఇప్పటికైనా కడప జిల్లా ప్రజల యువత ఆకాంక్షను గుర్తించి ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాలన్నారు. కేవలం ఎన్నికల శంకుస్థాపనలకు పరిమితం కాకుండా బడ్జెట్ కేటా యించాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కడప జిల్లా ప్రజల, యువత ఆశలకు అనుగుణంగా కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని పూర్తి చెయ్యాలని ఆయన కోరారు. కడప ఉక్కు పరిశ్రమ పూర్తి చేస్తే ప్రత్యక్షంగా 30 నుంచి 50 వేల ఉద్యోగాలు, పరోక్షంగా మరో 50 వేల నుంచి 1 లక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కడప ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కడప ఉక్కు పరిశ్రమ కోసం మలిదశ ఉద్యమానికి శ్రీకారం చూడతామని డేవిడ్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో మహేష్, ఓబులేసు, బాషా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని వనిపెంట గ్రామ సమీపంలో ఆదివారం జీపు, స్కూటర్ ఢీకొన్న సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో కాశినాయన మండలం అంబవరం గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లె చెన్నయ్య (73) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మైదుకూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన సోమిరెడ్డిపల్లె చెన్నయ్య



సమస్య పరిష్కారానికి ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పులివెందుల నియోజవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి(బిటెక్ రవి) పేర్కొన్నారు. సింహాద్రిపురంలోని తన కార్యాలయంలో ఆదివారం టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ విన్నవించగా.. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అవ్వతాతలకు, విభిన్నప్రతిభావంతులు, ఇతర వర్గాల వారికి పెన్షన్లను పెంచి ఇచ్చామన్నారు. ఉచిత ఇసుక ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు. గతంలో ఇసుక కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర

విభజన హామీల అమలు కోసం దశలవారీ పోరాటం

జగన్ పవర్‌లేని దర్బార్ వల్ల జిల్లాకు ఎలాంటి ప్రయోజనం లేదు

ప్రజాశక్తి - కడప అర్బన్

చంద్రబాబు మద్దతుతో మూడోసారి అధికారాన్ని చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి ప్రత్యేకహోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రాలకు ప్రత్యేక ప్యాకేజీ, కడపలో ఉక్కు పరిశ్రమ వంటి విభజన హామీలు అమలు కోసం కృషి చేయాలని, ఆ మేరకు దశలవారీ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల ఒకటి నుంచి మూడు వరకు విశాఖపట్నంలో జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాల్లో దేశంలో, రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించారని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర రాజధాని అమరావతి శంకుస్థాపన కోసం వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ మట్టి, నీళ్లు ముఖాన గొట్టి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో విభజన హామీలపై ఒకసారి కూడా మాట్లాడలేదన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి తన అయిదేళ్ల పాలనలో జిల్లా ప్రజల సమస్యలు, సమగ్రాభివృద్ధి గానీ పట్టించుకోలేదన్నారు. అడపాదడబా జరిపే పర్యటనలో కూడా ప్రజలను ఎవరిని దగ్గరికి రానివ్వలేదన్నారు. అధికారంలో ఒక్కసారి కూడా ప్రజా దర్బారు నిర్వహించని జగన్, అధికారం కోల్పోగానే జిల్లా, జిల్లా ప్రజలు, సమస్యలు గుర్తుకురావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై, పాలక ప్రభుత్వాలు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలపై, సమగ్రాభివృదిధకి సమరశీల పోరాటాలకు సమాయత్తం కానున్నట్లు చంద్ర తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.వెంకట శివ, సి.బసురునిస, సుబ్రహ్మణ్యం, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదరించారు..అభివృద్ధి చేసిచూపిస్తా

ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

ఆదరించి గెలిపించారని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. టిడిపి కార్యకర్తల ఆహ్వానం మేరకు గుట్టపాలెం పంచాయతీ ఎల్లంపల్లికి విచ్చేసిన ఆయనకు కార్యకర్త మల్లికార్జునగౌడ్ గౌరీ స్వాగతం పలికారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బాలాజీ, యశోద కుటుంబ సభ్యుల వారి ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల క్షేమ సమాచార అడిగి తెలుసుకున్నారు. విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.6వేలకు పింఛన్‌ను పెంచి మాట నిలుపుకున్నారని బాలాజీ కిషోర్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆదరించి గెలిపించారని, నియోజకవర్గాన్ని అన్ని విధాలఅభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నల్లారి చంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, బి.వెంకటరమణ మాజీ ఎంపిటిసి యతేం ద్ర, జనార్దన్ గౌడ్, గోవర్ధన, బిసినాయకులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బెస్తలకు అండగా ఉంటాం

నియోజకవర్గ పరిధిలో ఉన్న బెస్త సంక్షేమ సంఘం కుటుంబాలకు అండగా ఉంటానని, ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నగిరిపల్లెలో ఆదివారం నియోజకవర్గ బెస్త సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ నియో జకవర్గంలో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను అందేలా చూడాలని కోరారు. బెస్త సంఘానికి అన్నివిధాలా అదుకొని మీ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానని అన్నారు. బెస్తసంఘం గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, అధ్యక్షులు రెడ్డెప్ప, కార్యదర్శి రూపేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు బెస్తపల్లి పాల రెడ్డెప్ప పాల్గొన్నారు.